స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 131 | మంగళవారం, సెప్టెంబర్ 29, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 131 | TUESDAY, SEPTEMBER 29, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## భూసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

- భూ భారతి లక్ష్యాలు వివరించిన మంత్రి
- 70 గ్రామాల్లో తొలి దశ సర్వే
- ఇందిరమ్మ ఇళ్లపై కీలక ప్రకటన

2 లో..

## ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్య బలం

- ఓటర్ల జాబితా సవరణపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- అర్హులైన ఓటర్ల హక్కులు కాపాడాలని సూచన
- అభివృద్ధి, విద్య, నైపుణ్యాలపై విస్తృత చర్చ
- దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంపై ఆందోళన

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులు పరిరక్షించబడేలా చూడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పరిపాలించాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్నారు. అసోం దినపత్రిక 'ప్రతిదిన్ మీడియా నెట్‌వర్క్' ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన 'ది కాన్‌క్లేవ్–2026' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై మాట్లాడుతూ దేశంలో జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్య తగ్గడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, అర్హతల నిర్ధారణ వంటి ప్రక్రియలు పూర్తిస్థాయిలో పారదర్శకంగా ఉండాలని అన్నారు. ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా ఎన్నికల ప్రక్రియ సాగాలని, ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. 'ఇండియాస్ నెక్స్ట్ చాప్టర్' అంశంపై జరిగిన చర్చలో దేశ భవిష్యత్ దిశ, విద్యా రంగ సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలు, మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, నియోజకవర్గాల పునర్విభజన, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి విస్తృతంగా మాట్లాడారు. దేశ అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి మరింత మద్దతు అవసరమని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టులు వేగంగా అమలు మిగతా 2లో..




### ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

- ఈడీ జారీ చేసిన ఆస్తుల జప్తు ఉత్తర్వుల రద్దు
- అప్పిలేట్ ట్రైబ్యునల్ కీలక నిర్ణయం
- ఇతర నిందితులకు కూడా అనుకూల తీర్పు
- ఇప్పటికే కోర్టు అధీనంలో నగదు ఉందన్న ధర్మాసనం

2 లో..



## హైదరాబాద్‌లో బిల్ట్రస్ట్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్

- రూ.450 కోట్ల పెట్టుబడి... కొత్తగా వేయి మందికి ఉద్యోగాలు
- 2,600 మంది బీ2బీ సరఫరాదారులు, 14 మిలియన్ల కొనుగోలుదారులకు సేవలు
- లాంఛనంగా ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య): జాతీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ) ఏర్పాటుకు హైదరాబాద్‌ను తమ గమ్యస్థానంగా ఎంచుకుంటున్నాయి. తాజాగా ఈ జాబితాలో ప్రముఖ బిజినెస్ టూ బిజినెస్ (బీ2బీ) క్యాష్ జనరేషన్ ప్లాట్‌ఫాం బిల్ట్రస్ట్ కూడా చేరింది. మాదాపూర్ రహేజా మైండ్ స్పేస్ లో 40వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ. 450 కోట్ల పెట్టుబడి అంచనా వ్యయంతో అభివృద్ధి చేసిన బిల్ట్రస్ట్ టెక్నాలజీ సెంటర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనతికాలంలోనే హైదరాబాద్ జీసీసీలకు హబ్‌గా మారిందన్నారు. గతేడాది 75 కు పైగా కొత్త జేసీసీలు ఇక్కడ ప్రారంభమయ్యాయని... ఇది దేశంలోనే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది 100 జీసీసీలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకు మాత్రమే పరిమితం చేయకుండా... గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లో ఏఐ-ఫస్ట్ జీసీసీని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన బిల్ట్రస్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్థ 2,600 మంది బీ2బీ మిగతా 2లో..

## విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలి

- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి
- ఆహారం, పారిశుధ్యం, హాజరు, మౌలిక వసతులపై నిరంతర పర్యవేక్షణ
- చలి కాలంలో వెచ్చని నీరు, దుప్పట్లు అందుబాటులో ఉంచాలి
- దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా చర్యలు
- ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సంజయ్ జాజు



పెద్దపల్లి, (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలోని పాఠశాల విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పటిష్టంగా పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని జిల్లాల మిగతా 2లో..

## బీసీ సంక్షేమానికి పెద్దపీట

### నవంబర్‌లో రాజీవ్ యువ వికాసం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- స్కాలర్‌షిప్‌లు, రక్షణ కవచాల పంపిణీ
- ఓవర్సీస్ దరఖాస్తులకు గడువు పెంపు



హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇప్పటివరకు 1.30 లక్షల మంది విద్యార్థులకు రూ.450 కోట్ల నిధులను నేరుగా ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. హాస్టల్ విద్యార్థుల ఆహార, ఇతర భత్యాలను కూడా ప్రతి నెలా సకాలంలో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. గీత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న "కాటమయ్య రక్షణ కవచాలు" పథకం కింద 50 వేల మందికి రక్షణ కిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 40 వేల కిట్లను పంపిణీ చేశామని, శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికి కూడా త్వరలోనే అందజేస్తామని చెప్పారు. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ. 60 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందించిన "రాజీవ్ యువ వికాసం" పథకాన్ని నవంబర్ నెల నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించినట్లు తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే గురుకులాల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరలోనే మిగతా 2లో..

## టీజీపీఎస్సీ పరీక్షల షెడ్యూల్ విడుదల

- పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తేదీల ప్రకటన
- కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలు
- అక్టోబర్, నవంబర్‌లో కీలక నియామక పరీక్షలు
- అభ్యర్థులు సన్నద్ధం కావాలని సూచన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పలు పోస్టుల భర్తీకి మిగతా 2లో..



## బైక్‌ను తప్పించబోయి లారీని ఢీకొన్న ఆటో

- నలుగురి మహిళల దుర్మరణం
- మరో నలుగురికి తీవ్ర గాయాలు
- మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో ఘటన

నస్పూర్, (వార్త వేదిక సూర్య): మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలోని 63వ జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. మరో వాహనాన్ని తప్పించబోయి ఓ ఆటో ఎదురుగా వస్తున్న లారీని వేగంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న నలుగురు మిగతా 2లో..

## సీఈసీపై కాంగ్రెస్ ఆందోళన

- దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపు
- ఎన్నికల కమిషన్ తీరుపై విమర్శలు
- బీఆర్‌కే భవన్ వద్ద మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): దేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకతపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడు తూ.. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో తలెత్తుతున్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ వ్యవహార శైలిపై తమ పార్టీకి పలు అభ్యంతరాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఓటర్ల జాబితాల నిర్వహణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజల విశ్వాసం వంటి అంశాలపై స్పష్టత అవసరమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉండాలంటే ఎన్నికల నిర్వహణపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలకు సంబంధించి ప్రతిపక్ష పార్టీలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతినకుండా ఉండేందుకు అన్ని అంశాలను పారదర్శకంగా పరిశీలించాలని సూచించారు. మిగతా 2లో..



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపై బీఆర్ఎస్ దృష్టి

- మరోసారి విజయం సాధిస్తామని కేటీఆర్ ధీమా
- తెలంగాణ భవన్‌లో మూడు జిల్లాల నేతల సమావేశం
- ఓటరు నమోదు కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం
- అర్హులంతా ఓటరుగా నమోదు కావాలి
- ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నాహాలు వేగం
- తన ఓటు నమోదు చేసుకున్న కేటీఆర్
- ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని సూచన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్ నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి విజయం సాధించడం లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాచరణను ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూడు జిల్లాలకు చెందిన ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఎన్నికల సన్నాహాలు, ఓటరు నమోదు ప్రక్రియ, మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 131
మంగళవారం
29 సెప్టెంబర్, 2026



## హైదరాబాద్‌లో బిల్ట్రస్ట్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

సరఫరాదారులు, 14 మిలియన్లకు పైగా కొనుగోలుదారులకు సేవలు అందిస్తోందన్నారు. ఈ సంస్థ గ్లోబల్ ఆపరేషన్స్, టెక్నాలజీ, ఆర్అండ్ డీ విభాగాల అనుసంధానంలో ఈ టెక్నాలజీ సెంటర్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఇక్కడ దశలవారీగా కొత్తగా వేయి మంది హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. హైదరాబాద్ లో టెక్ ట్యాలెంట్ కు కొదవ లేదని, వారిని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దేందుకు రాష్ట్రంలోని ప్రముఖ విద్యా సంస్థలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్, టీ హబ్ తదితర సంస్థలతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని బిల్ట్రస్ట్ ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బిల్ట్రస్ట్ సీఈఓ గ్రాంట్ హల్లరాన్, ఇండియా జీసీసీ కంట్రీ హెడ్ ఫర్హాద్ హెచ్. బారియా తదితరులు పాల్గొన్నారు.

## టీజీపీఎస్సీ పరీక్షల షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పరీక్షల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసింది. ఈ ప్రకటనతో లక్షలాది మంది అభ్యర్థుల్లో ఉత్సాహం నెలకొంది. టీజీపీఎస్సీ విడుదల చేసిన వివరాల ప్రకారం అన్ని పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపట్టనున్నట్లు కమిషన్ పేర్కొంది. అభ్యర్థులు ముందుగానే తమ సన్నాహక ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించింది. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పరిధిలోని అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టుల భర్తీకి అక్టోబర్ 24న పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి అక్టోబర్ 26న పరీక్ష జరగనుంది. ఈ రెండు పోస్టులకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. రోడ్లు, భవనాల శాఖలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి నవంబర్ 6, 7 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. సాంకేతిక విభాగానికి చెందిన ఈ పోస్టుల కోసం ఇంజినీరింగ్ పట్టభద్రులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే కమిషన్ ప్రారంభించింది. పాఠశాల విద్యాశాఖలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్, గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి నవంబర్ 12, 13 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. విద్యాశాఖలో ఉన్నతస్థాయి పోస్టులైనందున ఈ పరీక్షలకు కూడా విశేష ప్రాధాన్యత నెలకొంది. అర్హులైన అభ్యర్థులు పరీక్షల కోసం ముమ్మరంగా సిద్ధమవుతున్నారు. పరీక్షల షెడ్యూల్ విడుదలతో అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌ను వేగవంతం చేసుకునే అవకాశమొచ్చింది. హాల్ టికెట్లు, పరీక్షా కేంద్రాలు, ఇతర మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. తాజా సమాచారం కోసం టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను నిరంతరం పరిశీలించాలని అభ్యర్థులకు సూచించారు.

## మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య):

వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ సోమవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, పిటిషన్ల పరిష్కారం, వివిధ రికార్డులను పరిశీలించారు. మహిళలు, బాలికల నుంచి వచ్చే ఫిర్యాదులను సున్నితంగా స్వీకరించి, ఎలాంటి జాప్యం లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. బాధితుల గోప్యతను కాపాడుతూ, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా పకడ్బందీగా ఆధారాలు సేకరించాలని ఆదేశించారు. ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, మహిళల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, ఎస్ఐలు కృష్ణంరాజు, శైలజతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్య బలం

(మొదటి పేజీ తరువాయి)



కావాలంటే కేంద్ర సహకారం అవసరమని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులు, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశాలు కల్పించాలని కోరారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై స్పందిస్తూ జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం కలగకూడదని పేర్కొన్నారు. లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గితే జాతీయ విధానాల రూపకల్పనలో ఆ రాష్ట్రాల వాదన బలహీనపడే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక వసతుల ఆధారంగా తెలంగాణను దేశ అభివృద్ధిలో కీలక భాగస్వామిగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమం, నర్సరీ విద్య ప్రవేశపెట్టడం, విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, సంభాషణ సామర్థ్యాలను పెంపొందించడం ద్వారా భవిష్యత్ ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని ప్రభుత్వం కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు ఊరట

2015లో నమోదైన సంచలనాత్మక ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కీలక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జారీ చేసిన రూ.50 లక్షల ఆస్తుల జప్తు ఉత్తర్వులను అప్పిలేట్ ట్రైబ్యునల్ రద్దు చేసింది. రేవంత్ రెడ్డితో పాటు కేసులో ఉన్న ఇతర నిందితులకూ ఇదే నిర్ణయం వర్తిస్తుందని ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. జస్టిస్ మునీశ్వర్ నాథ్ భండారీ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 14న ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. కేసులో స్వాధీనం చేసుకున్న రూ.50 లక్షల నగదు ఇప్పటికే అవినీతి నిరోధక శాఖ స్వాధీనం చేసుకుని సంబంధిత న్యాయస్థానంలో జమ చేసిన విషయాన్ని పిటిషనర్లు ట్రైబ్యునల్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సుదీర్ఘంగా విచారణ చేపట్టిన ధర్మాసనం పలు కీలక అంశాలను పరిశీలించింది. వివాదాస్పద నగదు ఇప్పటికే కోర్టు ఆధీనంలో ఉన్న నేపథ్యంలో అదే మొత్తానికి సమానమైన ఆస్తులను మరోసారి మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద జప్తు చేయడం సమంజసం కాదని ట్రైబ్యునల్ అభిప్రాయపడింది. నిందితులు ఆ నగదు లేదా ఆస్తులను బదిలీ చేసే అవకాశం లేనప్పుడు అటాచ్‌మెంట్ కొనసాగించాల్సిన అవసరం లేదని ధర్మాసనం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 2015లో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో అప్పటి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి, నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు లంచం ఇవ్వజూపారనే ఆరోపణలతో ఈ కేసు నమోదైంది. మొత్తం రూ.5 కోట్ల ఒప్పందంలో భాగంగా రూ.50 లక్షల నగదు అడ్వాన్స్‌గా ఇవ్వడానికి ప్రయత్నించిన సమయంలో ఏసీబీ అధికారులు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఏసీబీ నమోదు చేసిన కేసును ఆధారంగా తీసుకుని ఈడీ కూడా మనీలాండరింగ్ కోణంలో విచారణ ప్రారంభించింది. అనంతరం సంబంధిత ఆస్తులను అటాచ్ చేస్తూ చర్యలు చేపట్టింది. 2022లో ఈ అటాచ్‌మెంట్‌ను సమర్థిస్తూ వెలువడిన ఉత్తర్వులను సవాలు చేస్తూ రేవంత్ రెడ్డి సహా ఇతర నిందితులు అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. పలు విడతలుగా విచారణ కొనసాగిన అనంతరం తాజాగా తీర్పు వెలువడింది. తాజా నిర్ణయంతో రేవంత్ రెడ్డికి ఈ కేసులో ఒక కీలక న్యాయపరమైన ఊరట లభించినట్టయింది. అయితే అసలు కేసుకు సంబంధించిన విచారణలు, ఇతర న్యాయ ప్రక్రియలు ఆయా న్యాయస్థానాల్లో కొనసాగనున్నాయి. ట్రైబ్యునల్ తీర్పు నేపథ్యంలో రాజకీయ వర్గాల్లోనూ ఈ వ్యవహారం మరోసారి చర్చకు దారితీసింది.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపై బీఆర్ఎస్ దృష్టి

(మొదటి పేజీ తరువాయి)





క్షేత్రస్థాయి సమన్వయం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో ప్రస్తుతం బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం ఉందని కేటీఆర్ పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. గతంలో సాధించిన విజయాన్ని పునరావృతం చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని, అయితే ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తేనే లక్ష్యం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో విజయానికి ఓటరు నమోదు ప్రక్రియ అత్యంత కీలకమని కేటీఆర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థల స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మూడు జిల్లాల్లో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువత, ఉద్యోగులు, పట్టభద్రులతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజా సమస్యలపై పార్టీ పోరాటాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రాడ్యుయేట్ వర్గాల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలం, డివిజన్, పట్టణ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ చేపట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఓటరు నమోదు నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలో పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు ఎన్నికల విజయానికి అవసరమైన కార్యాచరణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని మరోసారి గెలుచుకునేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేస్తాయని, బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

### తన ఓటు నమోదు చేసుకున్న కేటీఆర్

త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం హైదరాబాద్‌లో తన ఓటును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పట్టభద్రుడు దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ఓటరు నమోదును పూర్తి చేయాలని కేటీఆర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు నమోదు కీలక దశ అని పేర్కొంటూ అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు ప్రాధాన్యం కలిగి ఉంటుందని కేటీఆర్ తెలిపారు. పట్టభద్రుల సమస్యలు, అభిప్రాయాలు శాసన మండలిలో ప్రతిధ్వనించాలంటే అధిక సంఖ్యలో ఓటర్లు నమోదు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా తమ ఓటు నమోదును త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల నిర్వహణకు ముందు ఓటరు జాబితాలో పేర్లు నమోదు కావడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులలో అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను ప్రాధాన్య అంశంగా తీసుకుని సమన్వయంతో పనిచేయాలని కేటీఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికలలో విస్తృత భాగస్వామ్యం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రెసిడెన్షియల్ విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యతో పాటు వారికి అందుతున్న మౌలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కలెక్టర్లు క్రమం తప్పకుండా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నప్పటికీ కొన్ని చోట్ల ఆహార విషబాధ, ఎలుకలు, పాముకాటు వంటి ఘటనలు చోటుచేసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని సీఎస్ ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సీఎస్ తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల లోపాలు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. వంటశాలలను ఆధునీకరించే అవకాశం ఉన్న చోట్ల పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని సూచించారు.

రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను ఉన్నతస్థాయిలో పర్యవేక్షించేందుకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించాలని సంజయ్ జాజు తెలిపారు. విద్యాసంస్థల్లోని సౌకర్యాలు, లోపాలు, చేపట్టిన పరిష్కార చర్యల వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో చేపట్టిన మార్పులను ఉన్నతస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుంటుందని తెలిపారు. జిల్లాలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సంబంధించి ప్రతికూల నివేదికలు వచ్చినప్పుడు అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని సీఎస్ సూచించారు. ఏదైనా సమాచారం తప్పుడు ప్రచారంగా ఉన్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, వాస్తవంగా సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి అమలు చేస్తోందని, కాస్మెటిక్ ఛార్జీలను డీబీటీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన దుప్పట్లను ముందుగానే సమకూర్చాలని సీఎస్ ఆదేశించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవన యజమానులతో కలెక్టర్లు సమావేశమై అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి ఉపాధ్యాయుడికి అవసరమైన శిక్షణ అందేలా చర్యలు చేపట్టాలని సీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇకపై ప్రతిరోజూ ఒక లక్ష యూనిఫారాలు కుట్టేలా చర్యలు తీసుకోవాలని, దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. యూనిఫాం క్లాత్ ఇప్పటికే జిల్లాలకు చేరినందున కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలు, సమస్యల పరిష్కార వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం.రవీందర్ ,బీసీ గురుకులాల కోఆర్డినేటర్ మణిదీప్తి, జిసిడిఓ కవిత, రెసిడెన్షియల్ సంస్థల పర్యవేక్షకులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అధికారి శ్రీనాథ్, మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాలలు అధికారి,భాగ్యలక్ష్మి, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు శ్రీలత, అశోక్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమానికి పెద్దపీట: భట్టి

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. గురు కుల విద్యాలయాలకు స్వంత భవనాల నిర్మాణంపై కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద 180 మంది విద్యార్థులకు ఇప్పటికే రూ.18.40 కోట్ల నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. మరింత మంది అర్హులకు అవకాశం కల్పించేందుకు దరఖాస్తు ల గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించినట్లు వెల్లడించా రు. అలాగే బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణా నికి అవసరమైన నిధులను కూడా త్వరలో విడుదల చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## బైక్‌ను తప్పించబోయి లారీని ఢీకొన్న ఆటో

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు మృతి చెందగా.. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం గుడిపల్లి కి చెందిన చింతకుంట్ల లక్ష్మి (30), అగ్గు సౌందర్య (35), తొగరి సుమలత (25), తొటపల్లి సోనియా (20)లు మంచిర్యాలలోని ఓ షాపింగ్ మాల్‌లో పని చేస్తున్నారు. వీరు నిత్యం స్వగ్రామం నుంచి పనికి ఆటోలో వెళ్లివస్తుంటారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం పనికి వెళ్తుండగా.. ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో వీరితో పాటు మరో ముగ్గురు ప్రయాణిస్తున్నారు. లక్ష్మి, సౌందర్య ఘటనా స్థలంలోనే మృతి చెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తొగరి సుమలత, తొటపల్లి సోనియా కన్నుమూశారు. వీరితో పాటు ఆటోలో ఉన్న సల్లూరి అనుషా, రాంటెంకి దివ్యవాణి, నరమల్ల లక్ష్మి, ఆటో డ్రైవర్ ప్రశాంత్ చికిత్స పొందుతున్నారు. తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న వారు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ నలుగురి కుటుంబాల్లో విషాదం అలుముకుంది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు మంచిర్యాల రూరల్ సీఐ గోపతి రవీందర్ తెలిపారు.

## భూసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

వనపర్తి, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సమగ్ర భూసర్వే ఒక్కటే మార్గమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వనపర్తిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, గృహ నిర్మాణ అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భూ భారతి చట్టం ద్వారా భూ వివాదాలకు దీర్ఘకాలిక పరిష్కారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను తొలి దశ సర్వేకు ఎంపిక చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే నక్షాలు అందుబాటులో లేని 413 రెవెన్యూ గ్రామాల్లో కూడా దశలవారీగా సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు సంఖ్య, జియో కోఆర్డినేట్లతో కూడిన మ్యాప్, ప్రత్యేక భూ గుర్తింపు సంఖ్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. భూసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చినట్లు మంత్రి వివరించారు. తొలి దశలో కొనుగోలు చేసిన పరికరాలతో పాటు అదనపు పరికరాలను కూడా జిల్లాలకు అందిస్తున్నామని చెప్పారు. వేలాది మంది సర్వేయర్లకు అనుమతులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే కార్యక్రమాన్ని వేగంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల లోపాలు, అబాది ఆస్తులకు సంబంధించిన సమస్యలను సమగ్ర సర్వే ద్వారా పరిష్కరించవచ్చని మంత్రి పేర్కొన్నారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, ఇతర ఆస్తుల విస్తీర్ణం, హద్దులను ఖచ్చితంగా గుర్తించి రికార్డుల్లో నమోదు చేయనున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రికార్డులను ఆధునీకరించడమే లక్ష్యమన్నారు. దశాబ్దాలుగా సాగులో ఉన్నప్పటికీ సరైన హక్కు పత్రాలు లేని కుటుంబాల సమస్యలను కూడా గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు, భూ యజమానులు ప్రభుత్వ సర్వే కార్యక్రమానికి సహకరించాలని, రాజకీయ ప్రచారాలను పట్టించుకోకుండా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కూడా మంత్రి కీలక ప్రకటన చేశారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇళ్లలో ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. రెండో విడతలో కొత్త ఇళ్లతో పాటు గతంలో అసంపూర్తిగా నిలిచిన ఇళ్లను కూడా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## సీఈసీపై కాంగ్రెస్ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దాని పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లి కార్జున ఖర్గే నాయకత్వంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజాస్వా మ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ ఉద్యమాలు చేపడుతున్నామని పేర్కొన్నా రు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసే చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. అయితే ఎన్నికల కమిషన్‌పై చేసిన ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాలేనని, వాటిపై ఎన్నికల కమిషన్ లేదా ఇతర పక్షాల నుంచి భిన్న అభిప్రాయా లు ఉండవచ్చని రాజకీయ వర్గాలు పేర్కొంటు న్నాయి. ఈ అంశంపై దేశవ్యాప్తంగా రాజకీ య చర్చ కొనసాగుతోంది. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడేలా అన్ని వ ర్గాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని పరి శీలకులు అభిప్రాయపడుతున్నారు. బీఆర్కే భవన్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల బలోపేతం కోసం తమ పోరాటం కొనసాగుతుందని పార్టీ నా యకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవ స్థపై విశ్వాసాన్ని కాపాడేందుకు అన్ని సంస్థ లు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని వారు కోరారు.



# రంగారెడ్డి

## రోబోటిక్ సర్జరీతో ఛాతీ వ్యాధులకు మెరుగైన చికిత్స

### - సోమాజిగూడ యశోద థొరసిక్ సర్జన్ డాక్టర్ సి.రోహన్ రెడ్డి

సంగారెడ్డి,వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 28:



క్లిష్టమైన ఊపిరితిత్తులు, ఛాతీ వ్యాధులకు మినిమల్లీ ఇన్వేసివ్, రోబోటిక్ థొరాసిక్ సర్జరీ విధానాలు మెరుగైన చికిత్సా ఫలితాలను అందిస్తున్నాయని యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి సి తెలిపారు. సంగారెడ్డి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలో ఊపిరితిత్తులు, అన్నవాహిక, మీడియాస్టినమ్, డయాఫ్రాగమ్, ఛాతీ గోడకు సంబంధించిన వ్యాధుల నిర్ధారణ, చికిత్సకు అధునాతన మినిమల్లీ ఇన్వేసివ్, రోబోటిక్ సర్జరీ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్, మీడియాస్టినల్ గడ్డలు తదితర క్లిష్టమైన ఛాతీ సమస్యలకు ఆధునిక శస్త్రచికిత్సా పద్ధతులను, వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు.వీడియో అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ,రోబోటిక్ అసిస్టెడ్ థొరాసిక్ సర్జరీ వంటి విధానాలతో శస్త్రచికిత్సలో కోత పరిమాణం, శస్త్రచికిత్స అనంతర నొప్పి తగ్గడంతో పాటు ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గి, రోగులు త్వరగా సాధారణ జీవనానికి చేరుకునే అవకాశం ఉంటుందని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు.వ్యాధిని ముందుగానే గుర్తించడం, అధునాతన శస్త్రచికిత్సా నైపుణ్యం, మల్టీడిసిప్లినరీ క్యాన్సర్ కేర్ కలయికతో మెరుగైన చికిత్స, వేగవంతమైన కోలుకోవడం, జీవన నాణ్యతలో మెరుగుదల సాధ్యమవుతుందని ఆయనవివరించారు.అధునాతన ఆపరేషన్ థియేటర్లు, హై-డెఫినిషన్ ఇమేజింగ్ సిస్టమ్స్, రోబోటిక్ సర్జికల్ ప్లాట్‌ఫారమ్‌లతో పాటు థొరాసిక్ సర్జన్లు, పల్మనాలజిస్టులు, ఆంకాలజిస్టులు, రేడియాలజిస్టులు, అనస్థీషియాలజిస్టులు, క్రిటికల్ కేర్ నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ బృందం సమన్వయంతో ఈ సేవలు అందిస్తున్నట్లు యశోద హాస్పిటల్స్ వెల్లడించింది.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 28:



ప్రజావాణిలో అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ప్రజావాణిలో మొత్తం 65 వినతులు అందగా, సంగారెడ్డి డివిజన్‌కు 12, నారాయణఖేడ్ 5, జహీరాబాద్ 5, కలెక్టరేట్‌కు 43 వినతులు వచ్చాయి. అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదు. రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, వైద్యం, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, బీసీ సంక్షేమాధికారి జగదీష్, సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తిని చాటిన ప్యారడైజ్ సినిమా

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని,సెప్టెంబర్-28 (వార్త వేదిక సూర్య ):



మా నీళ్లు మా నిధులు మా ఉద్యోగాల కోసం ఆనాడు తెలంగాణ ఉద్యమం ఎలా సాగిందో అదే తరహాలో ఒక జాతి గుర్తింపు కోసం జరిగిన పోరాటాన్ని చూపించిన ప్యారడైజ్ సినిమా ఉద్యమ స్ఫూర్తిని చాటిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం రాత్రి గోదావరిఖనిలోని రాజేష్ టాకీస్‌లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ తో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్యారడైజ్ సినిమాను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరిఖనికి చెందిన సింగరేణి బిడ్డ ఓదెల శ్రీకాంత్ తీసిన ఈ సినిమా అద్భుతంగా సమాజానికి ఒక సందేశం ఇస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం ఏ విధంగా కొనసాగిందో, అదే విధంగా మాకు గుర్తింపు కావాలని చేసిన పోరాటాన్ని ఈ సినిమా ద్వారా చూపించారన్నారు., ఈ దేశంలో పుట్టిన బిడ్డలుగా గుర్తింపు లేని అనేక మంది ఉన్నారని, ఇప్పటి వరకు కూడా కొన్ని ప్రాంతాలల్లో గుర్తింపు కోసం ఎదురు చూస్తున్నారని, కొండల్లో కోనల్లో గిరిజన బిడ్డలు, ఇంకా కూడా గుర్తింపు లేకుంటా ఉన్నటువంటి పరిస్థితులు ఈ సమాజానికి చాలాగా తెలియదన్నారు. దేశంలో గుర్తింపు లేకున్న వాళ్ల కోసం దేశంలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులు గుర్తించాలని సూచించారు.ఈ సినిమాలో మాజీ సీఎం కేసీఆర్ ఎలాగైతే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి మలిదశ ఉద్యంలో తెలంగాణ సాధించుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమాన్ని ఒక సందేశంగా చూపిస్తూ కేసీఆర్ ద్వారానే వచ్చినట్లుగా కనబడుతుందన్నారు. కేసీఆర్ దేశానికి ప్రపంచానికి గాంధేయ మార్గంలో అనేక సమస్యలు పరిష్కరించారని చూపించినారో వారి పాత్ర ద్వారా మళ్లీ ఒకసారి నేటి యువతకి ఒక మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా శ్రీకాంత్ తీసిన ఈ సినిమా ఉందన్నారు. శ్రీకాంత్ ఓదెల గొప్ప డైరెక్టర్‌గా ఎదుగాలని, సింగరేణి బిడ్డగా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్తూ ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మొయినాబాద్ లో సామాజిక సమరసత నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది

### వివక్షత,అంటరానితనం లేని సమరసత సమాజ నిర్మాణం చేయాలి.

### - జిల్లా అధ్యక్షుడు ఈశ్వరయ్య

మొయినాబాద్ సెప్టెంబర్ 28( వార్త వేదిక సూర్య )



మొయినాబాద్ లో సామాజిక సమరసత నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. సామాజిక సమరసత మొయినాబాద్ మండల సమావేశం మొయినాబాద్ శివాలయం లో జరిగింది .హిందూ ధర్మంలో అస్పృశ్యత కు స్థానం లేదని,కాల క్రమేణా సమాజంలో వచ్చి చేరిన దురాచారాలు మాయని మచ్చ యని సామాజిక సామరసత జిల్లా అధ్యక్షుడు ఈశ్వరయ్య అన్నారు. సమాజంలోని అన్ని కులాల్లో జన్మించిన మహానుభావులు చేసిన కృషిని ఆదర్శంగా తీసుకుని నేటి తరం కుల అసమానతలు తొలగించాలని కోరారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ, కులాల మధ్య చిచ్చుపెట్టె శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు మరియు సామూహిక వివాహాలలి కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొయినాబాద్ లో సామాజిక సామరసత కొత్త కమిటీ వేయటం జరిగింది.కొన్ని ముఖ్యమైన బాధ్యతలు కేటాయించడం జరిగింది. కన్వీనర్ పడమటి మోహన్ రెడ్డి. అధ్యక్షులు ,కుమ్మరి రామచందర్ (గురుస్వామి) ప్రధాన కార్యదర్శులు వడ్ల కృష్ణ ఉపాధ్యక్షులు, జంబుల బాలరాజు ,విద్యార్థి విభాగం అభిరామ్, ప్రచార ప్రముఖ్ వడ్ల రవీందర్ చారి ,ధర్మచర్య విభాగము ద్యాపా పాండు , కళా విభాగము భానురి సంఘమేష్ ,జననేత విభాగం సుధాకరరెడ్డి, పర్యావరణ విభాగము బద్దం ప్రతాపరెడ్డి కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జంగయ్య ,ప్రశాంత్ కవ్వగూడెం శ్రీను పాల్గొన్నారు

# కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

### భారీ ర్యాలీ, సభ నిర్వహించి , అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ

### ఓట్ల తొలగింపే లక్ష్యంగా ా×=: ఎంపీ సురేష్ షెట్కార్

### అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు: నిర్మలా జగ్గారెడ్డి

### ఓటర్ల హక్కుల పరిరక్షణకు బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి: చంద్రశేఖర్ రెడ్డి

సంగారెడ్డి వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 28 :



ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓట్లను తొలగించడమే లక్ష్యంగా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ా×=) ప్రక్రియ కొనసాగుతోందని మెదక్ ఎంపీ సురేష్ షెట్కార్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఓట్ల గల్లంతు, ఎన్నికల కమిషన్‌పై నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రామ్ నగర్ రామ్ మందిర్ వద్ద గల జగ్గారెడ్డి ఇంటి నుండి మొదలుకుని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీ సురేష్ షెట్కార్, డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు.అనంతరం జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు

**ఓట్ చోరీపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పోరాటం: సురేష్ షెట్కార్**

ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ.. ఓట్ చోరీ అంశంపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో పార్లమెంట్‌లో ధర్నాలు, ఆందోళనలు నిర్వహించినప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ కార్యక్రమాలను కొనసాగించిందని ఆరోపించారు. బీహార్, బెంగాల్ ఎన్నికల్లో భారీగా ఓట్లను తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లోనూ ా×= పేరుతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఈ ప్రక్రియపై అప్రమత్తంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం ఉందని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల వ్యవస్థ చర్యలు తీసుకోవాలని సురేష్ షెట్కార్ కోరారు.

**అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు: నిర్మలా జగ్గారెడ్డి**

మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ా×= ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్లకు అభ్యంతరాలు, నోటీసులు రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ముఖ్యంగా మైనారిటీలు, ఎస్సీలు, పేదలు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు.ఏళ్లుగా ఒకే ప్రాంతంలో నివసిస్తూ, నిరంతరం ఓటు హక్కును వినియోగించుకుంటున్న వారికి సైతం నోటీసులు రావడానికి కారణమేంటని ఆమె ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో బూత్‌ల వారీగా పరిశీలిస్తే ఓటర్లకు నోటీసులు రావడం, వివిధ రకాల ధ్రువపత్రాలు సమర్పించాలని కోరడం వంటి అంశాలు తమ దృష్టికి వస్తున్నాయని తెలిపారు.ఓటు హక్కుకు సంబంధించిన ఏ అక్రమాన్నైనా ప్రశ్నించాల్సిన అవసరం ఉందని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశాన్ని దేశవ్యాప్తంగా ప్రజల ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు. అర్హులైన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి: చంద్రశేఖర్ రెడ్డి**

డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నిశితంగా పరిశీలిస్తోందన్నారు. ప్రతి బూత్‌లో ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని, అర్హత ఉన్న ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం, ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు పార్టీ శ్రేణులు సహకరించాలని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి, సంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నియంత్రణలో భాగస్వాములు కావాలి

### అదనపు కలెక్టర్ బి. రాములు

పెద్దపల్లి, సెప్టెంబర్-28 ( వార్త వేదిక సూర్య )



మాదకద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా యువతను కాపాడుకోవాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పేర్కొన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్డీ) సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ.. సరదాగా మొదలయ్యే చెడు అలవాట్లు చివరికి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగంపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా గంజాయి సాగు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా చర్యలు తీసుకోవాలని ,డ్రగ్స్ విక్రయం, కొనుగోలు, నిల్వ అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి. అన్ని చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాల తనిఖీలను ముమ్మరం చేయాలని అన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, రవాణా కేంద్రాల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు, విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారు రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలోని డీ-అడిక్షన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ చికిత్స పొందే రోగుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని , మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నషా ముక్తి భారత్ అభియాన్ పోస్టర్ జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు కలిసి ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్ ,జిల్లా వైద్య అధికారి వై. పవిత్ర, పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 28(వార్త వేదిక సూర్య)



ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం తార్నాక ప్రాంతంలో దాదాపు ఏడాది కాలంగా పనిచేయని వీధి దీపాలపై స్థానిక నివాసితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆమె పర్యటించారు.

అనంతరం సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులను సంప్రదించి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల సహకారంతో పనిచేయని వీధి దీపాలకు మరమ్మతులు చేయించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. దీంతో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజల నుంచి వచ్చే ప్రతి పౌర సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదురవుతున్న వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పనిచేస్తాం

### - తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ

పటాన్‌చెరు, వార్తా వేదిక సూర్య సెప్టెంబర్ 28:



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్-143 పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గానికి పలువురు జర్నలిస్టులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లెపల్లి బాలుర డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని, సెప్టెంబర్ -28 ( వార్త వేదిక సూర్య )



మంథని మల్లెపల్లి బాలుర డిగ్రీ కళాశాలను స్థానిక బాలుర పాఠశాల ఆవరణలోకి మార్చిన నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తరగతి గదులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఫర్నిచర్ తదితర అవసరాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

విద్యార్థుల విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించేలా అవసరమైన వసతులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్డీవో, సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, తాసిల్దార్ ఆరిఫోద్దిన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 11 ఆర్జీలు స్వీకరణ

### ఎంపిడిఓ శ్రీజా రెడ్డి

మంథని, సెప్టెంబర్ -28 ( వార్త వేదిక సూర్య )



మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 11 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కే. శ్రీజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు 3 , రెవెన్యూకు 5 , ఇరిగేషన్ 1, ఆర్ అండ్ బి 1, పంచాయతీరాజ్ కు 1 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీఓ శ్రీజ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు 13 మంది పాల్గొన్నారు.

## వల్లపు నరసింహ - సరిత దంపతుల పాప 21వ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు - మంద భవాని జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 28(వార్త వేదిక సూర్య)



వల్లపు నరసింహ--సరిత దంపతుల పాప 21వ మహోత్సవ కార్యక్రమం అశోక్‌నగర్ సేవా సంఘం కమిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ మంద భవాని - జగన్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంద జగన్ దంపతులు పాపను ఆశీర్వదించి, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి శుభకార్యాలు కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కారంపూరి వెంకటేష్, అఖిల, మన్మన్, పేలు, షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల కల నెరవేర్చాలి

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, సెప్టెంబర్ 28(వార్త వేదిక సూర్య)



డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల కల నెరవేర్చాలని మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోమవారం మారేడ్పల్లి ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూమ్ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక కోరుతూ సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం ను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఎంతోకాలంగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే నవరాత్రుల సందర్భంగా లబ్ధిదారులకు పట్టాలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లబ్ధిదారుల సమస్యను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో సాయిరాం హామీ ఇచ్చినట్లు తెలిపారు. పట్టాల పంపిణీ జరిగితే లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.



# నాగర్‌కర్నూల్

## ఎస్.జి.ఎఫ్ యు - 17 యునైటెడ్ నల్గొండ జిల్లా తైక్వాండో ఎంపికల్లో నీలగిరి సత్తా

### ఆరు స్వర్ణ పతకాలతో రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హత

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య )



నల్గొండలోని మేఖల అభినవ్ ఔట్‌డోర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన ఎస్.జి.ఎఫ్ యు - 17 యునైటెడ్ నల్గొండ జిల్లా తైక్వాండో ఎంపికల్లో నీలగిరి తైక్వాండో, ఎం.ఎం.ఏ ఫిట్‌నెస్ అకాడమీ ఫౌండర్, తైక్వాండో ఎన్.ఎస్.ఎన్.ఐ.ఎస్ కోచ్ అంబటి ప్రణీత్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న మహాత్మా జ్యోతిబా పూలే మునుగోడ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు.

జిల్లాస్థాయి ఎంపికల్లో నీలగిరి అకాడమీ విద్యార్థినులు ఆరు స్వర్ణ పతకాలు సాధించి ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి ఎంపికలు వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థినుల ప్రతిభను అభినందించిన నల్గొండ ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ నమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నీలగిరి తైక్వాండో, ఎం.ఎం.ఏ ఫిట్‌నెస్ అకాడమీ ఫౌండర్, తైక్వాండో ఎన్.ఎస్.ఎన్.ఐ.ఎస్ కోచ్ అంబటి ప్రణీత్ మాట్లాడుతూ, విద్యార్థినులు సాధించిన ఆరు స్వర్ణ పతకాలు వారి క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికల కోసం ప్రత్యేక శిక్షణ అందించి, విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచేలా కృషి చేస్తామని తెలిపారు.

## ఆరోగ్యకర ఆహారంపై అవగాహన.. ఎఫ్‌సీఐలో వినూత్న వంటకాల పోటీ

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య )

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఎఫ్‌సీఐ నల్గొండ డీఎం సువీన్ కుమార్ అన్నారు. 9వ రాష్ట్రీయ పోషణ్ మాహ్--2026లో భాగంగా ఎఫ్‌సీఐ డివిజనల్ ఆఫీస్, నల్గొండలో నిర్వహించిన ఆరోగ్యకర వంటకాల పోటీలో ఆయన పాల్గొన్నారు. మిల్లెట్స్, పప్పుధాన్యాలు, కూరగాయలు తదితర పోషక ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని డీఎం సూచించారు. స్థానికంగా లభించే పోషక పదార్థాలతో రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేయడం ద్వారా పోషకాహారంపై అవగాహన పెంపొందించవచ్చని తెలిపారు. ఆహార వైవిధ్యం, తగినంత పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడం ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని ఎఫ్‌సీఐ ఏజీఎం (క్యూ సి) డా. రాఘవేంద్ర సింగ్ అన్నారు. కుటుంబ స్థాయిలోనే పోషకాహారానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు దివ్య, గిరీష్మ, షాహిద్ ఖాన్, రూప, నరేష్, అనుష, వినిత, సుప్రియ పాల్గొని వివిధ రకాల ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు విద్యాసాగర్, సాజిత్, కలైసెల్వి , సతీష్ రెడ్డి, రంజిత్, శ్రీకాంత్, అజయ్ తదితరులు పాల్గొని పోటీదారులను అభినందించారు.

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి : ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబరు 28 (వార్త వేదిక సూర్య):-

ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలి

నల్లగొండ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ), ఓటర్ల పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న అభ్యంతరాల నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్ సూచన మేరకు, నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు సురక్షితంగా ఉండేలా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి" అని అన్నారు.

సీఈసీ రాజీనామా చేయాలి: ఎమ్మెల్యే బాలు నాయక్

ఓటర్ల జాబితా, సార్ ప్రక్రియకు సంబంధించి అనేక అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు కూడా కొన్ని అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించి, ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది" అని బాలు నాయక్ అన్నారు. ఈ అంశాలపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

ఓటర్ల జాబితాలో ఎవరి పేర్లు తొలగించబడ్డాయి, ఎందుకు తొలగించబడ్డాయి, ఏ విధానాన్ని అనుసరించారు అనే విషయాలపై పారదర్శకత అవసరం. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాలి. ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం మరింత బలపడేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఓటు చోరీ'పై సమగ్ర వివరణ ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న ఓటు చోరీ' ఆరోపణలపై సమగ్ర, స్వతంత్ర పరిశీలన జరగాలని బాలు నాయక్ కోరారు. సార్ లో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు, ఓటర్ల డేటా నిర్వహణ తదితర అంశాలపై వచ్చిన అభ్యంతరాలకు ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని అన్నారు.

"ఓటు అనేది ప్రజల ప్రజాస్వామ్య హక్కు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత ఉండాలి. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో తన నిరసనను తెలియజేస్తోంది" అని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు

భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు ముక్కమల్ల వెంకటయ్య హనుమంతు వెంకటేష్ గౌడ్ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి కుక్కల గోవర్ధన్ రెడ్డి ఎల్లయ్య లక్ష్మీనారాయణ ఆలంపల్లి నరసింహ బిక్కు నాయక్ లోకసాని కృష్ణయ్య విజేందర్ రెడ్డి సతీష్ రెడ్డి యువజన నాయకులు హరికృష్ణ పార్టీ కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ధర్నా అనంతరం సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో చేపడుతున్న నిరసనల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు

# అఖిల భారత రైతు మహాసభలు జయప్రదం చేయండి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య )

నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండ పట్టణంలో జరుగు అఖిలభారత 36 వ రైతు మహాసభల ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ పట్టణంలో అంబేద్కర్ భవన్ దగ్గర గోడ రాతల ప్రచారం క్యాంపెయిన్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం, వలసవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 1936లో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆవిర్భవించి నేటికి 90 సం॥రాలు అవుతున్నదని అన్నారు. ప్రపంచ గుర్తింపు పొందిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో మొట్టమొదటి సారిగా అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) 36 వ రైతు జాతీయ మహాసభలు 2026 నవంబర్ 15, 16, 17, 18 లలో జరుగుతున్నాయని, నవంబర్ 15 న లక్ష మంది రైతులతో నాగార్జున డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో భారీ ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభకు దేశ నలుమూలల నుండి 1500 మంది కాకలుతీరిన రైతు ఉద్యమ నేతలు ప్రతినిధులుగా వస్తున్నారు. ఈసభలో ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నది. ఈ సందర్భంగా నిర్వహించే రైతు సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్స్, సెమినార్లో వ్యవసాయ శాస్త్రవేత్తలతోపాటు వ్యవసాయరంగంపై అవగహన కలిగిన అనేక మంది మేధావులు పాల్గొంటారని తెలిపారు. ఇటీవల అమెరికా-భారత్ చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశ స్వాతంత్ర్యాన్ని సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నదని ఆరోపించారు దీనికి వ్యతిరేకంగా వ్యవసాయరంగం రక్షణ కోసం ఎఐకెయస్ నిరంతర ఉద్యమాలను కొనసాగిస్తున్నదని,. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు జరిగిన సమరశీల పోరాటంలో ఎఐకెయస్ కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఢిల్లీ రైతు ఉద్యమాన్ని విరమింపచేసే



సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్య పోరాటాలు నడుపుతున్నది. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన విద్యుత్ ప్రయివేటీకరణకు, వ్యవసాయ రంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాటాలను ఎఐకెయస్ చేస్తున్నది. రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం పార్లమెంటులో చేయాలని పోరాడుతున్నది.తెలంగాణ రాష్ట్రంలో బీడుభూములకు సాగునీరందించే ప్రాజెక్టుల కోసం, పోడు భూములకు పట్టాలు, కౌలు రైతులకు న్యాయం చేయాలని, పంట రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరాఫరా, నేటికి రుణ మాఫీ అమలు కాని రైతులకు వెంటనే చేయాలని, పెండింగ్ రైతు భరోసా నిధులను ఇవ్వాలని, వరంగల్ రైతు డిక్లరేషన్లో కాంగ్రెస్ ప్రకటించిన వాగ్దానాల అమలుకై అనేక రకాల ఆందోళనలను చేస్తున్నాము. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించాలని కోరుతున్నామని అన్నారు. మహాసభల జయప్రదానికి రైతులు కార్మికులు వ్యాపారస్తులు శ్రేయోభిలాషులు ఆర్థికంగా హార్దికంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర సహకార బ్యాంకు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ హాశం, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య , ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, రైతు,కార్మిక ప్రజా సంఘాల నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ,సలివొజు సైదాచారి, కన్నె కంటి సత్యనారాయణ, సర్దార్ అలీ, గంజి నాగరాజు, గంజి రాజేష్ ,సీత వెంకటయ్య, బాణాల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటకు పార్లమెంటులో చట్టం చేయాలి



రైతు సంఘం రాష్ట్ర కమిటీసభ్యులు బండ శ్రీశైలం

గట్టుప్పల. సెప్టెంబర్28.వార్త వేదిక సూర్య:

రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం పార్లమెంటులో చేయాలని ఈ డిమాండ్ తో నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో జరిగే అఖిల భారత రైతు మహాసభలు వేదిక కానున్నాయని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం గట్టుపల మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో విరాళ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాల వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పండించిన పంటకు ధరలు పెరగడం లేదని దీనితో రైతు ఆత్మహత్యలు పెరిగాయని ఆయన అన్నారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. ఇటీవల భారత్- అమెరికా చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల దేశ స్వాతంత్రానికి, సార్వభౌమత్వానికి తాకట్టు పెట్టే విధంగా ఉందని, దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగా రక్షణ కోసం రైతులు నిరంతరం ఉద్యమాలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పూర్తిగా విఫలమైందన్నారు. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా అందడం లేదని, ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చినప్పటికీ ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందన్నారు. యూరియా, పత్తి ఆన్లైన్ యాప్ ల పేరుతో రైతులను గోసపెడుతుందని, సరైన సమయంలో పంటలకు వర్షాలు రాకపోవడంతో రైతన్న పండించిన పంటలకు ఇప్పటికే తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. అఖిల భారత మహాసభలు నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో జరుగుతున్నాయని, ఈ మహాసభల జయప్రదానికి ఈ ప్రాంత ప్రజలు ఆర్థిక తోడ్పాటు అందించి రైతాంగ ఉద్యమాలను ముందుకు తీసుకపోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్షుడు ముసుకు బుచ్చిరెడ్డి నాయకులు పెద్దగాని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

### పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

### నల్లగొండలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా రైతులు తరలిరావాలి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య )



రైతు సంఘం జాతీయ మహాసభలను నవంబర్ 15 నుంచి 20 వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహిస్తున్న సందర్భంగా, మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నల్లగొండ మండలం అనంతారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ మహాసభలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎం. ఎస్.పి) కల్పించాలని, రైతుల మోటార్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తామనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమగ్రంగా ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు.

ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో విద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయ అవసరాలకు సరిపడా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్, సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర వంటి అంశాలపై ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. రైతాంగ సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించి, వాటి పరిష్కారం కోసం జరిగే ఈ మహాసభల్లో రైతులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతారం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు , పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, మానుపాటి ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి రాములు అంజయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం జాతీయ మహాసభలు మరియు నల్లగొండలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలి..

### ఎస్సీ డిపార్ట్మెంట్ కమిటీలకు నియామక పత్రాలు అందజేత..

### ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

### తెలంగాణ పిసిసి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి యేకుల రాజారామ్..

### పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేయడంలో ఎస్సీలదే కీలకపాత్ర..

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బోడ స్వామి..

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య )

జిల్లాలోని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి ఏకుల రాజారావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాలు, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ సూచనల మేరకు నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో జిల్లా, మండల, నియోజకవర్గ స్థాయిలో నూతన కమిటీల నియామక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకుల రాజారావు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయడంలో నాయకులు, కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని అన్నారు. పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర కమిటీ నిర్దేశించే కార్యక్రమాలను క్రమశిక్షణతో అమలు చేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. తెలంగాణకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఏకుల రాజారావు అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాల్సిన అర్హులను గుర్తించి, వారికి పథకాలపై పూర్తి అవగాహన కల్పించి ప్రయోజనాలు అందేలా పార్టీ శ్రేణులు సహకరించాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు వారధిగా పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎస్సీ డిపార్ట్మెంట్‌ను జిల్లాలో గ్రామస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా, మండల, నియోజకవర్గ కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.



## డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ కి అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు ప్రదానం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య )

మెగా ఈవెంట్స్ చైర్మన్ శిరీష రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పల్లె కిశోర్ కుమార్‌కు అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును ఘనంగా అందజేశారు. ఫిలిం ఛాంబర్ డైరెక్టర్లు,నిర్మాతలు, సినీ నటుల సమక్షంలో ఈ అవార్డును ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా పల్లె కిశోర్ కుమార్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి ఇప్పటికే ఎన్నో అవార్డులు అందుకున్నానని, తాజాగా అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. తన సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగిస్తూ మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెగా ఈవెంట్స్ చైర్మన్ శిరీష రెడ్డి తో పాటు ఫిలిం ఛాంబర్ డైరెక్టర్లు, ప్రముఖ నిర్మాతలు, సినీ నటులు తదితరులు పాల్గొని పల్లె కిశోర్ కుమార్ ను అభినందించారు.

## డ్రైనేజీ నిర్మించాకే రోడ్డు వేయాలి

### ముషంపల్లి గ్రామస్థుల డిమాండ్.. రోడ్డుపై బైఠాయించి నిరసన

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య )



మండల పరిధిలోని ముషంపల్లి గ్రామంలో డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టకుండానే రోడ్డు పనులు నిర్వహిస్తుండటంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా డ్రైనేజీ కాలువలు నిర్మించిన అనంతరం రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. రోడ్డును ఎత్తుగా నిర్మిస్తుండటంతో తమ ఇళ్లు లోతట్టు ప్రాంతాల్లోకి మారుతున్నాయని, వర్షాలు కురిసినప్పుడు మురుగునీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనుల కారణంగా తాగునీటి పైప్‌లైన్లు ధ్వంసమై మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ముందుగా డ్రైనేజీ కాలువల నిర్మాణం పూర్తి చేసి, ఆ తర్వాతే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ ఏర్పాటు చేయకుండా రోడ్డు పనులను కొనసాగిస్తే అడ్డుకుంటామని స్పష్టం చేశారు.నిరసన కార్యక్రమంలో వరికుప్పల రవి, వరికుప్పల అశోక్, పద్మ, అప్పల ఉషయ్య, బక్కతట్ల శ్రీను, నకిరేకంటి మైనాకర్, సత్తమ్మ, సైదయ్య, ఇంద్రయ్య, బక్కతట్ల కోటయ్య, నకిరేకంటి యాదమ్మ, వరికుప్పల పూలమ్మ, ఎస్.కె. మహబూబ్, అప్పల మహేందర్, మాదారం సైదులు, భాగ్యలక్ష్మి, నకిరేకంటి నాగరాజు, కిరణ్, సాల గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### -- మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 28 ( వార్తా వేదిక సూర్య):-



సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్--నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చందంపేట మండలం చిత్రియాల గ్రామ పంచాయతీ సర్పంచ్ చాట్ల చిరంజీవిని సోమవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రమావత్ రవీంద్ర కుమార్ శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.....నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా చాట్ల చిరంజీవి ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా చాట్ల చిరంజీవి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి అని రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్, సర్పంచ్ రమావత్ కిషన్, మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, బాణావత్ భారత, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నిలిపివేసిన పునరావాస భూముల రిజిస్ట్రేషన్ లపై ఉన్న నిషేదాన్ని ఎత్తివేయాలని కలెక్టర్ కు వినతి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య )

చందంపేట మండలం చిత్రియాల రెవెన్యూ పరిధిలోని 206 సర్వే నెంబర్లో పునరావసం కింద భూముల పై ఉన్న నిషేదాన్ని తక్షణమే తొలగించాలని జిల్లా కలెక్టర్ ను కోరామని ప్రజా పోరాట సమితి (పి. ఆర్. పి. ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి తెలిపారు. నల్లగొండలో జిల్లా కలెక్టర్ కు చిత్రియాల రెవెన్యూ పరిధిలోని వివిధ గ్రామాల రైతులతో మెమొరండాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూనె వెంకట్ స్వామి మాట్లాడుతూ "నాగార్జునసాగర్ రిజర్వాయర్ ముంపు ప్రాంతానికి గురైన వివిధ గ్రామాలకు సంబంధించిన రైతులకు 1972 లో 206 సర్వే నెంబర్ లోని 9,600 ఎకరాల అటవీ భూముల్లో పునరావాసం కింద 2061.28 గుంటల భూమిని రెవెన్యూ భూమిగా మార్చారు. అందులో 1,240.29 ఎకరాల భూముల్లో పునరావాసం కింద రైతులకు పట్టాలని ఇచ్చారు. తరువాత 2007లో 800 ఎకరాల్లో అసైన్డ్ పట్టాలను ఇచ్చారు. వీరందరూ నేటికీ సేద్యం చేస్తున్నారు."2018 సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో 206 సర్వే నెంబర్ లోని తక్కిన 7,600 ఎకరాల భూముల్లో నలుగురు తహసీల్దారులు, మరికొంతమంది వీఆర్వోలు మూకుమ్మడిగా దొంగ పట్టాలు సృష్టించి స్థానికేతరులకు కూడా ఇచ్చారు.

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 13
మంగళవారం
29 సెప్టెంబర్ 2026

## దేశభక్తికి ప్రతీక షహీద్ భగత్ సింగ్

### భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 28( వార్తా వేదిక సూర్య):-

మాతృభూమి కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసి, దేశ స్వాతంత్ర్య పోరాటంలో తనదైన ముద్ర వేసిన మహా విప్లవకారుడు షహీద్ భగత్ సింగ్ అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.

"నా దేశభక్తిని చూసి నా మరణశిక్ష కూడా సిగ్గుపడుతుంది. నేను చనిపోయాక కూడా నా మట్టి నుండి దేశభక్తి వాసనే వస్తుంది" అనే భావనతో దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన భగత్ సింగ్ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.భగత్ సింగ్ చూపిన ధైర్యం, త్యాగం, దేశభక్తి ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆ మహా విప్లవకారుడి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆ మహా విప్లవకారుడికి శతకోటి వందనాలు అర్పిస్తున్నానని రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.

## హైదరాబాద్ ఫోటో ట్రేడ్ షో పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, బ్యూరో సెప్టెంబర్ 28:( వార్త వేదిక సూర్య )

హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్ఎస్ కన్వెన్షన్ లో పీపీఐఎన్ ఒ ఫోటోటెక్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2, 3 ఒ 4 తేదీలలో నిర్వహించనున్న "హైదరాబాద్ ఫోటో ట్రేడ్ షో" పోస్టర్‌ను సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఫోటో, వీడియో రంగం రోజురోజుకూ అత్యాధునిక సాంకేతికతతో ముందుకు దూసుకుపోతుందని, అలాంటి నూతన టెక్నాలజీ, ఆధునిక కెమెరాలు, లెన్స్ లు, లైటింగ్ పరికరాలు, ఎడిటింగ్ సాఫ్ట్ వేర్లు, ప్రింటింగ్ సేవలను ఒకే వేదికపై పరిచయం చేసేందుకు ఈ ట్రేడ్ షో ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వృత్తిలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ ట్రేడ్ షో విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఫోటో రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వేలాది కుటుంబాలకు అండగా తమ ప్రభుత్వం హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులోనూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర ఫోటో ఒ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం మాజీ కార్యదర్శి గుణగంటి సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఫోటో ట్రేడ్ షో ఇదేనని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కెమెరా కంపెనీలు, ల్యాబ్ పరికరాల సంస్థలు తమ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. సూర్యాపేట జిల్లా నుంచి ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ షోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తుడి శ్రీనివాస్, హరినాథ్, ఐటిపాముల మల్లికార్జున్, శ్రీకాంత్, శేఖర్, శంకర్, నగేష్ మహేష్, కొచ్చర్ల రవి, నజీర్ బాయ్, రాము, నందిపాటి సైదులు, శశిరెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, సెప్టెంబర్ 28: ( వార్త వేదిక సూర్య)

ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయిన ప్రజావాణికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, లాగిన్‌లో పెండింగ్ ఉంచితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని, స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారం కావాలని సూచించారు.

90 దరఖాస్తులు: సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 90 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో భూ సమస్యలు, రెవెన్యూకి సంబంధించి 52, డిపిఓ 5, డి ఎం హెచ్ వో 4, డి డబ్ల్యు ఓ 3, మిగిలిన 26 వివిధ శాఖలకు చెందినవని, వాటిని పరిష్కారానికి సంబంధిత శాఖలకు పంపించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డి ఆర్ ఓ ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈవో శిరీష, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డిఇఓ అశోక్, డీఏవో శ్రీధర్ రెడ్డి, డిఎస్ ఓ మోహన్ బాబు, డి డబ్ల్యూ ఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## నాబార్డ్ సహకారం తో డైరీ అభివృద్ధి చేసుకోవాలి

### - డి జి ఎం శ్రీకాంత్ బాంబర్ .

సూర్యాపేట బ్యూరో చిలుకూరు సెప్టెంబర్ 28 :( వార్త వేదిక సూర్య )

నాబార్డ్ సహకారంతో భానుపూరి డైరీ ని అభివృద్ధి చేసుకోవాలని సంఘం డైరెక్టర్ల సమావేశంలో బాబా డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ బాంబర్ అన్నారు. భానుపురి రైతు ఉత్పత్తిదారుల మ్యాక్స్ లిమిటెడ్ కార్యాలయాన్ని సోమవారం సందర్శించిన ఆయన బోర్డు అఫ్ డైరెక్టర్లతో మాట్లాడుతూ, డైరీ వ్యాపారంతో పాటు వివిధ వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని నాబార్డ్ ఐదు సంవత్సరాల వరకు సపోర్ట్ ఇవ్వడం జరుగుతుందని అనంతరం స్వయం సమృద్ధి సాధించి డైరీ వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కోరారు భానుపురి ఎఫ్పిఓ వ్యాపారము సేవా దృక్పథం కలిగి ఉండాలని ఆయన డైరెక్టర్ లకు సూచించారు.సూర్యాపేట నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ నాబార్డ్ సూచించిన వివిధ అంశాలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు నిర్వహించాలని అవసరమైన మేరకు తమ సహకారం అందిస్తామని తెలియజేశారు మండల పశు వైద్యాధికారివీర రెడ్డి పాల్గొని పాము పూరి డైరీ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఎఫ్ పి ఓ నిర్వ హన సంస్థ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వాడపల్లి రమేష్,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నంద్యాల అఖిల్, చైర్మన్ కే రాము నాగేశ్వరరావు, రమణ, సతీష్,శిరీష, పాల్గొనడం జరిగింది.

## కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండ

### మాజీ కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి

నాంపల్లి, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య):

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు.

సోమవారం నాంపల్లి మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు బొట్టు జగన్ తల్లి బొట్టు లక్ష్మమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రవీందర్ రెడ్డి గ్రామానికి చేరుకుని, మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల



ఖర్చుల నిమిత్తం రూ. 10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడే నాయకులు, కార్యకర్తల కష్టసుఖాల్లో పార్టీ నాయకత్వం ముందుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వట్టికోటి నరేష్, పోషం నరేష్, బొట్టు జగన్, నక్క శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో ఏసీబీ దాడులు: రూ. 15 వేలు లంచం తీసుకుంటూ దొరికిన రెవెన్యూ ఇన్స్పెక్టర్!

నాంపల్లి సెప్టెంబర్ 28(వార్త వేదిక సూర్య):

నల్గొండ జిల్లా నాంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులు మెరుపు దాడులు నిర్వహించి ఒక రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో పాటు ఆయన సహాయకుడిని రంగుల చేతులతో పట్టుకున్నారు.



పూర్తి వివరాల్లోకి వెళితే... నాంపల్లి మండల తహశీల్దార్ కమ్ జాయింట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆూ-1) రత్నబండి గోపరాజు, ఒక బాధితుడికి చెందిన వ్యవసాయ భూమికి సంబంధించిన పంచనామా నివేదికను తహశీల్దార్‌కు సమర్పించడానికి గాను రూ. 15,000/- లంచం డిమాండ్ చేశారు.

ఈ క్రమంలో గోపరాజు తరఫున ప్రైవేట్ వ్యక్తి/సహాయకుడైన ఎద్దుల యాదగిరి (ఆూ-2) ద్వారా సదరు లంచం సొమ్మును స్వీకరిస్తుండగా, ముందస్తు సమాచారంతో వ్యూహాత్మకంగా వేచి చూసిన నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి లంచం సొమ్ము రూ. 15,000/-లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

విధుల నిర్వహణలో అక్రమాలకు పాల్పడి అవినీతికి పాల్పడినందుకు గాను ఏసీబీ అధికారులు ఆూ-1 రత్నబండి గోపరాజు, ఆూ-2 ఎద్దుల యాదగిరిలను అరెస్టు చేసి, నాంపల్లిలోని ప్రిన్సిపాల్ స్పెషల్ జడ్జి ముందు రిమాండ్ నిమిత్తం హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. బాధితుల భద్రతా కారణాల దృష్ట్యా వారి వివరాలను గోప్యంగా ఉంచినట్లు తెలిపారు.

అవినీతిపై ఫిర్యాదుకు ఏసీబీ పిలుపు:

ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు గాని, వాట్సాప్ 9440446106 ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. అలాగే ఫేస్‌బుక్ (ఎశ్రీఖఅష్రుఋఖ ాజదీ), ఎక్స్ (ఏఎశ్రీఖఅష్రుఋఖ ాజదీ) సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా లంచగొండులపై ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు

## జాతీయ ఎన్నికల కమిషనర్ పదవి నుంచి తొలగించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో అనేక అవకతవకలు జరిగాయని, ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ నరేంద్ర మోడీ, అమిత్ షా కు తొత్తుగా మారి ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ , దళిత తదితర ఓటర్లను గుర్తించి వీరు బిజెపికి వ్యతిరేకమని వారి ఓట్లను తొలగించడమే లక్ష్యంగా పెట్టుకొని దేశంలో మరొక్కసారి అధికారంలోకి రావడానికి నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏక పక్ష ధోరణితో కేంద్రం, ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారు.



మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపు ఇచ్చారు. బీజేపీ కుట్రలను నిరంకుశ ధోరణి విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని చిన్నభిన్నం చేసేలా ఎన్నికల కమిషనర్ చర్యలు ఉన్నాయన్నారు. బీజేపీ గెలుపు కోసం పని చేస్తున్న జ్ఞానేశ్ కుమార్‌ను ఎన్నికల కమిషనర్ పదవి నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిషాముక్తి యువ వికసిత్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం

### వైద్యాధికారి డాక్టర్ ఎం.ప్రియాంక

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 ( వార్త వేదిక సూర్య ) :

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలోని 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు,విద్యార్థినిలు చదువుతున్న పాఠశాలలు, కళాశాలల్లో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నిషాముక్తి యువ వికసిత్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ప్రపంచ రేబిస్ (కుక్కకాటు) దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. గుట్కా, పొగాకు, సిగరెట్లు, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాలు పడతాయని తెలిపారు. కౌమార దశలో శారీరక, మానసిక మార్పుల కారణంగా యువత చెడు అలవాట్లకు త్వరగా ఆకర్షితులయ్యే అవకాశం ఉందని, అందువల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు లేని భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామమై ఉంటానని విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వైద్య సిబ్బంది సి హెచ్ ఓ లీలావతి హెల్త్ ఎక్స్టెన్షన్ అధికారి బాదం రాజేశ్వర్ హెల్త్ సూపర్వైజర్ గోవిందు సుజాత ఏఎన్ఎంలు పి మల్లికా సరస్వతి ఆర్ బి ఎస్ కే వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ఎస్ వరలక్ష్మి డి విజయ లీల షమీం జి పార్వతి జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

### మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ శ్రేణుల ధర్నా

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం పాటించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా నిలవాల్సిన ఎన్నికల వ్యవస్థ స్వతంత్రంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఎన్నికలు ప్రజల తీర్పును ప్రతిబింబించాల్సిందే తప్ప అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మారకూడదని జీఎంఆర్ అన్నారు. రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.




ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ విషయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందన్నారు. ఇతర కమిషనర్ల అభిప్రాయాలను పక్కన పెట్టి ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారంటూ ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజల ఓటు హక్కుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దేవరకద్ర నియోజకవర్గంలో చిన్నచిన్న కారణాలను చూపుతూ సుమారు 73 వేల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారని, దీంతో ప్రజల్లో ఆందోళన నెలకొందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇదిగో పత్రికా శైలిలో, పదజాలం మార్చి, కొంచెం ఘనంగా రాసిన వెర్షన్:

### పులి రఘు కుటుంబానికి అభిమన్యు రెడ్డి ఆర్థిక భరోసా

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య ):

రాజాపూర్ మండలం కుత్నెపల్లి గ్రామ పంచాయతీ పరిధికి చెందిన పులి రఘు (40) ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పరామర్శించారు. రఘు మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న అభిమన్యు రెడ్డి, అంత్యక్రియల నిర్వహణకు తన వంతు సహకారంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. యువసేన సభ్యుల ద్వారా ఈ మొత్తాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేవ్య నాయక్, ఉప సర్పంచ్ బంధ్య నాయక్, సుధాకర్, శేఖర్, రూప్‌సింగ్, గోవింద్, జైపాల్, మల్లేష్, లచ్చిరాం, మాత్య నాయక్, బిమయ్యతో పాటు గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్

## గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):-

పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తమ ఎమ్మెల్సీ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కును దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గతంలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటరు జాబితా రద్దైన నేపథ్యంలో పాత ఓటర్లు, కొత్తగా అర్హత పొందిన పట్టభద్రులు అందరూ తప్పనిసరిగా మళ్లీ తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ కొనసాగిస్తున్న ప్రజా పోరాటాలను పట్టభద్రులు గమనించాలని రవీంద్ర కుమార్ అన్నారు. ప్రజా సమస్యలపై రాజకీయ పార్టీల వైఖరి, వారి పనితీరును పరిశీలించి ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు.ఉమ్మడి నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించిన ఓటు నమోదు కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.విశ్రాంత ఉద్యోగులు, ప్రస్తుత ఉద్యోగులు, నిరుద్యోగ యువత, వ్యాపారులు, ఇతర రంగాల్లో ఉన్న పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని రవీంద్ర కుమార్ కోరారు.ఓటు హక్కు మన బాధ్యత.. మన భవిష్యత్తుకు మన నిర్ణయం అనే స్ఫూర్తితో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు

## వాణిజ్య భవన్ లో గ్రాడ్యుయేట్ ఓటర్ హెల్ప్ డెస్క్ ప్రారంభించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

### పాత లిస్టు రద్దు - పట్టభద్రులంతా మళ్ళీ ఓటు నమోదు చేసుకోవాలి: జగదీష్ రెడ్డి

సూర్యాపేట బ్యూరో సెప్టెంబర్ 28:( వార్త వేదిక సూర్య)

పట్టభద్రుల (ఎమ్మెల్సీ) ఎన్నికలను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాన్ని (హెల్ప్ డెస్క్) మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు. తొలిరోజే సతీసమేతంగా తన ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ... పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటు నమోదుకు ఎన్నికల కమిషన్ ఈరోజే నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పోరాటపటిమ ఎలా కొనసాగుతుందో ప్రతి పట్టభద్రుడు గమనించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గతంలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్ లిస్టు పూర్తిగా రద్దయిందని, పాత, కొత్త ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో జరుగుతున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రతి ఓటరు తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ప్రారంభించామని తెలిపారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చని, అందుకోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులు, ప్రస్తుత ఉద్యోగులు, నిరుద్యోగ యువత, వ్యాపారులు ఇలా పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## సూర్యాపేటలో కాంగ్రెస్ మహా ధర్నా - సీఈసీ జ్ఞానేష్ కుమార్ అరెస్ట్ చేయాలని డిమాండ్

సూర్యాపేట బ్యూరో సెప్టెంబర్ 28:( వార్త వేదిక సూర్య)

ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలకు పాల్పడ్డారంటూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే తొలగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ మహా ధర్నా నిర్వహించింది.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం కొత్త బస్ స్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.

ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే మందుల సామేల్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సీనియర్ నేతలు పోతు భాస్కర్, చెవిటి వెంకన్న యాదవ్, చకిలం రాజేశ్వరరావు, మొరిశెట్టి లక్షాది, చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి ఎస్ఎఫ్ఐ

దేవరకొండ సెప్టెంబర్ 28 ( వార్త వేదిక సూర్య ):-




విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం పెంపొందించాలి..

భగత్‌సింగ్ చూపిన పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో షాహిద్ భగత్‌సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు..ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చేసిన త్యాగాలు, ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.భగత్‌సింగ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం,దోపిడీ నిర్మూలన వంటి అంశాలపై తన ఆలోచనలను, పోరాటాన్ని కొనసాగించారని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నేతాల జయరాం, ఏన్నుపోతుల పరమేష్, నాగరాజు, శివ, అశోక్, అభిషేక్, భరత్, అజయ్, సంపత్, శ్రీకాంత్, ప్రేమ్, సాయిరాం, ఆంజనేయులు, చలపతి, అశ్వంత్, భాను, శివయ్య తదితరులు పాల్గొన్నారు

# పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మందుల సామేల్‌బిబిలి లిరేషన్ కార్డు**

**లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను**

**ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత**





**మోత్కూరు, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య ):** పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతున్నామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం మోత్కూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మండల తహ శీల్దార్ పి.జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ, తుంగతుర్తి నియోజక వర్గంలోని 9 మండలాలల్లో ఇప్పటికే 8మండలాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తయిందని, మోత్కూరులో చివరి విడతగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులో నమోదైన ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తు న్నామని చెప్పారు. మహిళల పేరుతో రేషన్ కార్డులు జారీ చేయడంతోపాటు ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామ న్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2023 డిసెంబరు 7న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉచిత బస్సుతో పాటు దశలవారీగా సంక్షేమ పథకాలను మహిళ పేరిట అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.42 కోట్ల రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మోత్కూరు మండల వ్యాప్తంగా 10904 స్మార్ట్ రేషన్ కార్డులను అందించనున్నామని తహశీల్దార్ జ్యోతి తెలిపారు.

**రూ 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు**

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని సామేల్ తెలిపారు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఒక్కొక్క ఇంటికి 5 లక్షల చొప్పున ప్రభుత్వం అందిస్తుందన్నారు. మోత్కూరు మున్సిపాలిటీతో పాటు గ్రామాలలో 167 చొప్పున ఇండ్లను మంజూరు చేశామన్నారు. నియోజక వర్గానికి కొత్తగా మరో రెండు వేల ఇల్లు మంజూరైనాయని తెలిపారు. ఇప్పటికే గట్టి గోడలు నిర్మించుకున్న రేకులు రేకులు వేసుకునే నివసించుటున్నా వారికి 500 ఇండ్లకు 2,00,000 చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. ఇల్లు లేని నిరుపేదలకు మరో 1500 ఇళ్లను కేటాయించామని వివరించారు. లి5కోట్లతోలి లిఅభివృద్ధి పనులు...లి . తుంగతుర్తి నియోజక వర్గం తీసుకెళ్లేందుకు అన్ని విధిగాలో కృషి చేస్తున్ననని ఎమ్మెల్యే తెలిపారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నియోజకవర్గానికి సుమారు 5 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు తీసుకొచ్చినట్లు తెలిపారు. మోత్కూరు ప్రధాన రహదారి పట్టణంలోని సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టానన్నారు. అడ్డగూడూరు 9.70 కోట్ల రూపాయలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మిస్తున్న మన్నారు. ఈ పాఠశాలలో ఒకేసారి 200600 మంది విద్యార్థులు చదువుకునేలా బోధన సదుపాయాలతో నిర్మాణం చేపడుతున్నామన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ 200 శాతం మిస్ చార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. లిచెక్ డ్యామ్‌లి లితో సాగుకులి లికొదవలేదులి బిక్కేరు వాగు పై 6 చెక్ డ్యామ్ లు నిర్మాణం పూర్తయితే వర్షపు నీరు వృధా కాకుండా వేలాది ఎకరాలకు సాగునీరు వందే అవకాశం ఉంటుందన్నారు. లికొండగడపకు కొత్తగా చెక్ లిఎడ్యామ్ మంజూరు....లి మోత్కూరు మున్సిపల్ పరిధిలోని . కొండగడప గ్రామానికి కొత్తగా చెక్ డ్యామ్ మంజూరు అయ్యిందని ఎమ్మెల్యే సామేల్ తెలిపారు. ఈ చెక్ డ్యామ్ ద్వారా ఆయకట్టు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య , పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు బద్దం నాగార్జున రెడ్డి, రాచకొండ బాలరాజు గౌడ్, డిసిసి కార్యదర్శి కూరెళ్ళ శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## ఎమ్మార్వో సమక్షంలో గంగాపురం శివారు సర్వే



**వలిగొండ, సెప్టెంబర్ 28 (వార్తా వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఆరూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గంగాపురం శివారులో సుమారు 375 ఎకరాల భూమికి సర్వే నిర్వహించారు. వలిగొండ ఎమ్మార్వో దశరథ సమక్షంలో సర్వే సిబ్బంది భూములను పరిశీలించి హద్దులను నిర్ధారించారు.సర్వే అనంతరం అవసరమైన ఆధారాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీఓ ఐలయ్య సర్వే ఆఫీసర్ పరశురాములు సర్వే సిబ్బంది, గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ నాయకులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

**హైదరాబాద్‌లో కదంతొక్కిన కాంగ్రెస్ శ్రేణులు..**

**నిరసనలో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**





**భువనగిరి//హైదరాబాద్, సెప్టెంబర్ 28: వార్త వేదిక సూర్య** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నగరంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ ఎన్నికల సంఘం కార్యాలయం ఉన్న బీఆర్‌కే భవన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం నాయకులు ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.

**ఓటర్ల జాబితా సవరణపై వివరణ ఇవ్వాలి**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ాూ×=) ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. ాూ×= ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపు, అభ్యంతరాలు, సవరణలకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘం సమగ్ర వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధు, వివేక్ జోషి వ్యక్తం చేసినట్లు వెలువడిన అభ్యంతరాలపై కూడా స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ కోరుతోంది.

**ఓటు హక్కు పరిరక్షణకు ప్రాధాన్యం: కాంగ్రెస్ నాయకులు**

నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల జాబితాల సవరణ ప్రక్రియ పారదర్శకంగా సాగాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ప్రక్రియపై రాజకీయ పార్టీలకు స్పష్టమైన సమాచారం అందించాలని, అభ్యంతరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తదితరులు ఎన్నికల సంఘానికి మెమోరాండం సమర్పించినట్లు తాజా నివేదికలు పేర్కొన్నాయి.ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం కొనసాగాలంటే ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, స్పష్టత అవసరమని పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు**



**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 28 వార్త వేదిక సూర్య :** ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై మొత్తం 83 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూ శాఖకు 53, సర్వే ల్యాండ్స్‌కు 9, డీఆర్‌డీఏకు 5, మున్సిపాలిటీకి 5, సివిల్ సప్లైకు 2 దరఖాస్తులు వచ్చాయి. వ్యవసాయం, ఇరిగేషన్, ఉపాధి కల్పన, వైద్య ఆరోగ్యం, ఎక్సైజ్, మత్స్య, ఎంపీడీఓ, హౌసింగ్ శాఖలకు ఒక్కో దరఖాస్తు చొప్పున అందినట్లు వెల్లడించారు.ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జీ కలెక్టర్ సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, డిప్యూటీ కలెక్టర్ కృతిక, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ అలివేలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుందాం

**- ఎల్లంకి మహేష్**



**వలిగొండ: సెప్టెంబర్ 28 ( వార్తావేదిక సూర్య ):** వలిగొండ మండల కేంద్రంలో ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119 వ జయంతినీ పురస్కరించుకొని భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఏఐటియూసీ మండల అధ్యక్షులు కనకబోయిన ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది.ఏఐటియుసి మండల కార్యదర్శి ఎల్లంకి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ ఈ దేశానికి సంపూర్ణమైన స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ సామ్రాజ్యానీ వ్యతిరేకంగా పోరాడారని అతి చిన్న వయసులో ఉరికంబాన్ని ముద్దాడి తన తోపాటు రాజు గురు ,సుఖదేవ్ లు ప్రాణాలను ఇచ్చారని అన్నారు. వారి స్ఫూర్తితో నేటి సమాజమంతా చైతన్య మవ్వాలని ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పోలపాక యాదయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు మారోజు నరసింహ చారి, ఏఐటియుసి సీనియర్ నాయకులు బోడిగ సుదర్శన్, మామిడికాయల నరేష్,ఇంజమూరి సాయిలు, ఎడవల్లి వేణు, శ్యామల నరేందర్,ఎక్కలదేవి విజయ్, యాట నరసింహ,సోమేశ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక దినోత్సవ పోటీలలో డిస్ట్రిక్ట్ సెకండ్ బహుమతి సాధించిన క్రిష్ణవేణి విద్యార్థులు



**రామన్నపేట (వార్త వేదిక సూర్య) సెప్టెంబర్ 28 :** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ డిస్ట్రిక్ సెకండ్ ప్రైజ్ సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఎస్.శరణ్ తేజ్, ఎల్. విశ్వ సాయి, ఎస్ శ్రీకారుణ్య, తస్లీం ఖానం, ఈ. శ్రీవిద్య తదితరులు జిల్లా పర్యావరణ మరియు టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను, గైడ్ టీచర్ మురళి ని కరెస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ బి.సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి అభినందించారు

## గేట్ వాల్వ్ మరమ్మతులతో రెండు రోజులు గోదావరి నీటి సరఫరా బంద్

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి +ాదీ= వద్ద 600 మి.మీ. గేట్ వాల్వ్ మరమ్మతు పనుల కారణంగా 700 మి.మీ. డి.ఐ. పైప్‌లైన్ ద్వారా సరఫరా అవుతున్న గోదావరి నీటిని రెండు రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ పి. కరుణాకరన్ తెలిపారు. సెప్టెంబర్ 29, 30 తేదీల్లో గోదావరి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. దీంతో ఆలేరు మండలంలోని 13 ఆవాసాలు, ఆత్మకూర్ మండలంలోని 12, భువనగిరి మండలంలోని 1, మోటకొండూర్ మండలంలోని 24, యాదగిరిగుట్ట మండలంలోని 24, గుండాల మండలంలోని 23, తుర్కపల్లి మండలంలోని 7 ఆవాసాలకు నీటి సరఫరా ఉండదని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ, ఆలేరు మున్సిపాలిటీ,ాణూ ఆలయానికి కూడా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ఈ రెండు రోజుల్లో ప్రజలు అందుబాటులో ఉన్న స్థానిక నీటి వనరులను ప్రత్యామ్నాయంగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. మరమ్మతు పనుల కారణంగా తాత్కాలికంగా నీటి సరఫరా నిలిచిపోతున్నందున ప్రజలు గమనించి సహకరించాలని మిషన్ భగీరథ శాఖ విజ్ఞప్తి చేసింది.

## భగత్‌సింగ్ ఆశయాల సాధనకు యువత ఉద్యమించాలి

**- సామాజిక అసమానతలపై ఐక్యంగా పోరాడాలి: ఏఐవైఎఫ్**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 28,వార్త వేదిక సూర్య :** విప్లవ వీరుడు షహీద్ భగత్‌సింగ్ ఆశయాల సాధన కోసం యువత ఉద్యమించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చేసిన త్యాగాలు, ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భగత్‌సింగ్ కేవలం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు మాత్రమే కాదని, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొల్పాలని ఆకాంక్షించిన విప్లవకారుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ నయీమ్, పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ.. దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్యా--వైద్య రంగాల్లో పెరుగుతున్న ప్రైవేటీకరణ, సామాజిక అసమానతలపై యువత ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ ఆశయాలను నేటి తరానికి చేరవేస్తూ యువతలో చైతన్యం తీసుకురావడానికి ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువత చేతుల్లోనే ఉందని, భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత ముందుకు రావాలని కోరారు. దోపిడీ, అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుద్దాల సాయికుమార్, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సామల శోభన్‌బాబు, ఏఐవైఎఫ్ నాయకులు వడ్ల ఆకాష్, కంబాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

**ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి డిమాండ్**



**రామన్నపేట( వార్తా వేదిక సూర్య ) సెప్టెంబర్ 28 :** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ూ×ూఖ) నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ మాట్లాడుతూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. ఇతర ఎన్నికల కమిషనర్ల భిన్నాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకుంటున్న నిర్ణయాలు అధికార పక్షానికి అనుకూలంగా ఉన్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాలంటే జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా కోరుతూ జరుగుతున్న ప్రజా ఆందోళనలకు ూ×ూఖ సంఘీభావం ప్రకటిస్తుందని తెలిపారు., భారత రాజ్యాంగం కల్పించిన సార్వత్రిక వయోజన ఓటు హక్కును, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ స్వతంత్రంగా, నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, రాజీనామా చేయని పక్షంలో ఆయన తొలగింపునకు రాజ్యాంగబద్ధమైన పార్లమెంటరీ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు నిరసన కార్యక్రమంలో ఐ లు జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఖయ్యూం గడ్డం నరసింహ శ్రీకాంత్ శ్రీశైలం తాటిపాములకు కిరణ్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**బొమ్మలరామారం 28 (వార్తా వేదిక సూర్య):** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని నాబార్డ్ డిడియం ఎష్ట్రబర్ఖూన్సీ అన్నారు. మండలంలోని చీకటిమామిడి రైతు వేదికలో గ్రామీణ మహిళా మండలి అధ్యక్షురాలు దూబల విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగిన దీశాలి ఎఫ్ పి ఓ (ఉమెన్ ఫార్మర్స్ ) 9వ వార్షికోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నాబార్డ్ సంస్థ మహిళా రైతుల ఉన్నతి కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. దీశాలి సంస్థ ఆర్గానిక్ వ్యవసాయం కూరగాయల సాగు వాటిని మార్కెటింగ్ మెలకువలు చేస్తూ విజయవంతంగా ప్రగతి పదంలో దూసుకెళ్తుందని మహిళా రైతులను డి డి ఎం ఝూన్సీ అభినందించారు. గ్రామీణ మహిళా మండలి అధ్యక్షురాలు జూపాల విజయలక్ష్మి మాట్లాడుతూ మండలంలో మహిళా రైతులు పండించిన కూరగాయలను అమ్ముకోవడానికి ప్రభుత్వం ఎకరం భూమిని కేటాయించాలన్నారు. దీశాలి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు సేంద్రియ,అటవీ వ్యవసాయం అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగేందుకు చేయూతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి, సోలిపేట సర్పంచ్ పావని , రామస్వామి తండా సర్పంచ్ సునీత, దిశాలి సంస్థ సీఈఓ వంగ దిలీప్ రెడ్డి,సభ్యులు అనురాధ, పార్వతి, నాగలక్ష్మి,పద్మ, కళ్యాణి, చంద్రలేఖ, సుజాత, తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లిలో ప్రత్యేక గ్రామసభ



**బొమ్మలరామారం 28 (వార్త వేదిక సూర్య)** సర్పంచ్ వేముల శ్రీలత నరేష్ ఆధ్వర్యంలో వి బి రాంజీ పనులపై సోమవారం మేడిపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ అఅ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి సైదులు గారు ఉప సర్పంచ్ కసగోని కృష్ణ గారు పాలకవర్గ సభ్యులు మామిండ్ల మహేష్ గారు గంగాదేవి లక్ష్మీ హనుమంతు గారు గుడిసె అశ్విని పాండు గారు గాంధారి నరసింహ గారు నాగిళ్ల స్రవంతి దయాకర్ గారు మడుగుల ప్రవీణ్ గారు కొమరాజు రజిత సుభాష్ గారు మండల స్థాయి అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల వివో ఏ బాలమణి నీలమ్మ పద్మ సువర్ణ సుజాత లక్ష్మి బాల లక్ష్మి పుష్ప భాగ్యమహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ రెడ్డి



**బొమ్మలరామారం 28 (వార్త వేదిక సూర్య)** మండలంలోని చౌదరిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు గుర్రం ప్రవీణ్ రెడ్డిని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లి బిజెపి పార్టీని మరింత ప్రతిష్టంగా మారుస్తా అన్నారు. తనపై నమ్మకం నుంచి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి గార్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 131
మంగళవారం
సెప్టెంబర్, 29, 2026



# యాదాద్రి భువనగిరి

# రెసిడెన్షియల్ విద్యాసంస్థలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

**- విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి**

**భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య):**

రాష్ట్రంలోని పాఠశాల విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పటిష్టంగా పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి సీఎస్ సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. కొన్ని చోట్ల ఆహార విషబాధ, ఎలుకలు, పాము కాటు వంటి ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆహార తయారీ, నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, వంటశాలల పారిశుద్ధ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల లోపాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అవసరమైన చోట వంటశాలలను ఆధునికీకరించే పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల క్షేత్రస్థాయి పరిస్థితుల పర్యవేక్షణకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించాలని, సమస్యలు, పరిష్కార చర్యల వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతికూల నివేదికలు వచ్చినప్పుడు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వాస్తవ సమస్య ఉంటే పరిష్కరించాలని సూచించారు. రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు, అవసరమైన దుప్పట్లు ముందుగానే అందుబాటులో ఉంచాలని తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న విద్యాసంస్థల్లో అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టేలా భవన యజమానులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడికి అవసరమైన శిక్షణ అందించాలని, దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన ఏకరూప దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూనిఫాం క్లాత్ జిల్లాలకు చేరినందున కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పోషకాహారం, మానసిక శ్రేయస్సులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సీఎస్ స్పష్టం చేశారు. అన్ని విద్యాసంస్థల్లో ఎఫ్ఆర్ఎస్ (ఫేస్) హాజరు తప్పనిసరిగా అమలు చేయాలని, సిబ్బంది సమయపాలన, విధుల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ప్రతి విద్యాసంస్థకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి విద్యార్థుల సంక్షేమం, హాజరు, పారిశుద్ధ్యం, ఆహార నాణ్యత, తాగు నీరు, భద్రత తదితర అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. బాలికల విద్యాసంస్థల్లో మహిళా అధికారిని తప్పనిసరిగా నియమించి వారి భద్రత, ఆరోగ్యం, వ్యక్తిగత సమస్యలు, పరిశుభ్రత, కౌన్సెలింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, భావోద్వేగ ఇబ్బందులను గుర్తించి అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని తెలిపారు. విద్యాసంస్థల్లో తరచూ మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ, గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు తప్పనిసరిగా నమోదు కావాలని ఆదేశించారు. నిత్య పర్యవేక్షణతో పాటు పరిశుభ్రత, ఆహార నాణ్యత, బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## విద్యాసేవలో ఉపాధ్యాయుడి గుర్తింపు- పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**వలిగొండ, సెప్టెంబర్ 28 ( వార్తా వేదిక సూర్య ) ;**

యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో విద్యా సేవ రత్న అవార్డు-2026కు పవిత్రాత్మ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జెనీఫర్,తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్.పాండు ను ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సవిత అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ట్రస్మా వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం భువనగిరి వైయస్సార్ గార్డెన్లో అస్మిత ఊషు లీగ్ పోటీలు నిర్వహించగా పాఠశాల నుండి 23మంది విద్యార్థులు పాల్గొనగా నలుగురికి గోల్డ్ మెడల్స్,ముగ్గురికి సిల్వర్ మెడల్స్,16 మంది విద్యార్థులకు బ్రోంజ్ మెడల్స్ తోపాటు ప్రశంసా పత్రాలను అందుకున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందు ముందు జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లి అనేక బహుమతులు పొందాలని సూచించారు.మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్స్ కు ఎంపికైన విద్యార్థి హేమంత్ సాయిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ సంగీత,సిస్టర్ శైల,మాస్టర్స్ రాజు,మాస్టర్ సిద్ధార్థ,వ్యాయామ ఉపాధ్యాయులు పరుశురాం,ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**మూటకొండూరు, సెప్టెంబర్ 28 (వార్త వేధిక సూర్య):-**




భువనగిరి మండలం హనుమాపురం గ్రామంలో దళిత యువకుడు మనోజ్‌పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ల రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం మూటకొండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 22న వినాయక నిమజ్జనం సందర్భంగా కులం పేరుతో దూషించి, హత్యాయత్నానికి పాల్పడిన ఏనుగు రాజశేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డిలను కఠినంగా శిక్షించాలన్నారు. నిందితులపై చర్యలు తీసుకోకుంటే ఎంఆర్‌పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరపాక నాగరాజు, కొల్లూరు యాదగిరి, బొట్ల పరమేష్, ఆడెపు బుచ్చయ్య, మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి గెలుపొందిన విజేతలకు మెడల్స్ బహూకరణ

**మోత్కూరు, సెప్టెంబర్ 28 ( వార్త వేదిక సూర్య):** ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జూడో పోటీలు మోత్కూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఆది,సోమ వారాలల్లో నిర్వహించారు. ఈ క్రీడల వివిధ కేటగిరీలల్లో విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ గుర్రం. లక్ష్మీనర్సింహారెడ్డి, వినియోగదారుల హక్కుల ఫోరం జిల్లా అధ్యక్షులు పోచం సోమయ్య మెడల్స్ లను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా బాలికలు జూడో వంటి ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలని, ఇందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. విజేతలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కె. దశరథరెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారులు హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. జూడో కోచ్ అన్నెపు వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీల్లో ప్రతిభ కనబరిచారని తెలిపారు.

**విజేతలు ఇలా....** 17 ఏళ్లలోపు బాలికలు: 36 కేజీల్లో ఎం. విమలశ్రీ, 40 కేజీల్లో బి. చందన, 44 కేజీల్లో ఎం. హర్షవర్ధని, 48 కేజీల్లో కె. సిరి, 52 కేజీల్లో ఎన్. సాక్షి, 57 కేజీల్లో ఎన్. లావణ్య, 63 కేజీల్లో డి.సహస్ర, 70 కేజీల్లో ఓ. అక్షయ, ఓపెన్ కేటగిరీలో వి. హాసిని ప్రథమ స్థానాలు సాధించారు.14 ఏళ్లలోపు బాలికలు: 23 కేజీల్లో ఏ. సాన్విక, 27 కేజీల్లో ఏ. తేజస్విని, 32 కేజీల్లో ఎస్. నిత్య, 36 కేజీల్లో ఎన్. లావణ్య, 40 కేజీల్లో సిహెచ్. వీణ,44 కేజీల్లో ఆర్. శ్రీలేఖ ప్రథమ స్థానాల్లో నిలిచారు.17 ఏళ్లలోపు బాలురు: 40 కేజీల్లో పి. మాన్విత్, 45 కేజీల్లో జి. లోకేష్, 50 కేజీల్లో బి. అభిషేక్, 55 కేజీల్లో పి. ప్రతీగౌడ్, 60 కేజీల్లో ఎన్. చరణ్‌తేజ, 66 కేజీల్లో జి. శ్రీనాథ్‌రెడ్డి, 73 కేజీల్లో డి. గగన్‌దీప్, 81 కేజీల్లో బి. గౌతమ్, 90 కేజీల్లో కె. శ్రీ విజ్ఞాన్ ప్రథమ స్థానాలు సాధించారు.

14 ఏళ్లలోపు బాలురు: 25 కేజీల్లో ఎస్. రోషన్, 30 కేజీల్లో ఎం. హేమంత్, 35 కేజీల్లో డి. అశ్విత్, 40 కేజీల్లో వై. చరిత్‌రెడ్డి, 45 కేజీల్లో టి. అర్జున్‌గౌడ్, 50 కేజీల్లో కె. కార్తీక్, ఓపెన్ కేటగిరీలో కె. బ్రిజేష్ ప్రథమ స్థానాల్లో నిలిచారు.విజేతలను జూడో ఫౌండర్ పి. బాలరాజు, కోచ్‌లు అన్నెపు వెంకట్, ఎస్. పర్వేజ్, మోత్కూరు సింగిల్ విండో మాజీ చైర్మన్ చింతల విజయభాస్కర్‌రెడ్డి, బుజిలాపురం మాజీ సర్పంచ్ చేశిరాశి అంజయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచర్ల కనుకరాజు, కె. సోమరాజ్, బి. కార్తీక్, జె. వెంకటేశ్, పి. మచ్చేందర్, యు.మత్స్యగిరి, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరమణ, జ్ఞానసుందరి, శ్వేత, నిఖిత జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన ఎస్పీ

**- ప్రజా సమస్యలను చట్టపరిధిలో నిష్పక్షపాతంగా పరిష్కరించాలి - ఎస్పీ అక్షాన్ష్ యాదవ్**



**భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా వివరించారు. ప్రజలు అందించిన అర్జీలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును చట్టపరిధిలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా వారి సమస్యలపై త్వరితగతిన స్పందించాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ స్వయంగా తెలిపారు.

## అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**- బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు చామకూర చిత్రలేఖ**



**యాదాద్రి భువనగిరి జిల్లా/వార్త వేధిక సూర్య :-**

అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలని బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చామకూర చిత్రలేఖ సూచించారు. సోమవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో 'అంగన్ మిలన్ సేవా' కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు, కొరటికల్, పల్లెపహాడ్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను నాయకులు సందర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు గుర్రం చైతన్య, వార్డు సభ్యురాలు పైళ్ల ప్రసన్న, మండల ప్రధాన కార్యదర్శి మజ్జిగ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సిరిసిల్ల సభలోపు చేనేత సమస్యలు పరిష్కరించాలి

**- మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు తెలంగాణ చేనేత కార్మిక సంఘం వినతి**



**మోత్కూరు, సెప్టెంబర్ 28 ( వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి సిరిసిల్ల పర్యటనలోపు చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును చెరుపల్లి సీతారాములు నేతృత్వంలో ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సీతారాములు శాంతి కుమార్ లు మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వ వృద్ధాప్య పింఛన్ పొందేందుకు హ్యాండ్‌లూమ్ శాఖ నుంచి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. రుణభారంతో నష్టాల్లో ఉన్న చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేసి, వాటి ద్వారా కార్మికులకు తిరిగి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.సహకార సంఘాలల్లో తయారయ్యే వస్త్రాలను గతంలో మాదిరిగా టెస్కో ద్వారా కొనుగోలు చేసి గురుకుల పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులు, ప్రభుత్వ ఆసుపత్రుల బెడ్‌షీట్లు, దేవాలయాల కండువాలు, తువ్వాళ్లు తదితర అవసరాలకు సరఫరా చేయాలని కోరారు. టెండర్ల విధానానికి బదులుగా టెస్కో ద్వారా చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు.చేనేత కార్మికులు 16 నెలలుగా త్రిఫ్ట్ పథకంలో రికరింగ్ డిపాజిట్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం రెండు నెలలకు మాత్రమే తన వాటాను జమ చేసిందని, మిగిలిన 14 నెలల మొత్తాన్ని వెంటనే జమ చేయాలన్నారు.నేతన్న భరోసా కింద మూడు నెలలకు కార్మికుడికి రూ.4,500, అనుబంధ కార్మికుడికి రూ.1,500 మాత్రమే జమ అయ్యాయని, 2024 జనవరి నుంచి రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.నేతన్న బీమా పథకంలో 59 ఏళ్లలోపు చేనేత కార్మికుడు మరణిస్తే లభించే రూ.5 లక్షల బీమా కోసం ఇన్సూరెన్స్ సంస్థకు చెల్లించాల్సిన ప్రీమియంను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా చేనేత కార్మికుల కూలీలను పెంచాలని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 11 రకాల చేనేత రిజర్వేషన్ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.చేనేత కార్మికులకు ఇంటి స్థలంతోపాటు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద హౌస్ కమ్ వర్క్‌షెడ్ నిర్మించాలని, రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాల పేరుతో మార్కెట్‌లోకి వస్తున్న డూప్లికేట్ ప్రింటెడ్ వస్త్రాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.చేనేత సమస్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు పలు అంశాలపై తాము ఇచ్చిన వినతి పై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## విదేశీ ఉద్యోగాలపై సహాయం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్

**భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 28 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్ర యువతకు సురక్షితమైన, పారదర్శకమైన, చట్టబద్ధమైన విదేశీ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టుమాకామ్ ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి పద్మ తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం అందించే ందుకు టుమాకామ్ ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నర్సింగ్, హెల్త్‌కేర్, కేర్‌గివర్, డ్రైవింగ్, నిర్మాణ, వ్యవసాయం తదితర రంగాల్లో అర్హతలను బట్టి విదేశీ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విదేశీ ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు టుమాకామ్ అధికారిక నమోదు ప్రక్రియ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మధ్య వర్తులు లేదా అనధికార వ్యక్తులను నమ్మి మోసపోవద్దని, ఉద్యోగం పేరుతో డబ్బులు చెల్లించే ముందు పూర్తి వివరాలు పరిశీలించుకోవాలని కోరారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్: ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫారం" హెల్ప్‌లైన్/వాట్సాప్: 08035524946విదేశీ ఉద్యోగ అవకాశాలు, అర్హతలు, నమోదు ప్రక్రియకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం జిల్లా ఉపాధి కార్యాలయం, యాదాద్రి భువనగిరిని సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి పద్మ కోరారు.

## లయన్స్ క్లబ్, స్వర్ణ గిరి వారి సౌజన్యంతో అల్పాహార వితరణ

**- ప్రారంభించిన డిస్ట్రిక్ట్ గవర్నర్, స్వర్ణ గిరి ఈవో**

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), సెప్టెంబర్ 28 వార్త వేదిక సూర్య :**



లయన్స్ క్లబ్ ఆఫ్ భువనగిరి పోర్టు, స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారి సౌజన్యంతో సోమవారం నాడు భువనగిరి ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన అల్పాహార వితరణ కార్యక్రమానికి స్వర్ణ గిరి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం లయన్ డిస్టిక్ గవర్నర్ కె వి ప్రసాద్, స్వర్ణ గిరి ఆలయ ఈవో అమర్నాథ్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ పాస్ గవర్నర్ మదన్మోహన్ మాట్లాడుతూ అభాగ్యులకు, పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని అన్నారు. లయన్స్ సేవలు ప్రపంచవ్యాప్తంగా అందిస్తుందని పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలో నూతనంగా ఏర్పడ్డ లైన్స్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్, స్వర్ణ గిరి దేవస్థానం సౌజన్యంతో ఆసుపత్రి కి వచ్చే అభాగ్యులకు అల్పాహారం అందివ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం మూడు నెలల పాటు నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయించడం పట్ల క్లబ్ సభ్యులను మదన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బాచుపల్లి రవీందర్, లయన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నువ్వుల సిద్ధప్ప, భువనగిరి లయన్స్ క్లబ్ చైర్మన్ రంగా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొడితల నవీన్, మెంబర్షిప్ కోఆర్డినేటర్ సొల్లేటి గోవర్ధన చారి, లయన్స్ నెంబర్లు దిడ్డికాడి నర్సింగరావు, మంచి కంటి రవి, గాంధీ దయాకర్, మోహన్ రెడ్డి, వేణుమాధవ్, డాకూరి ప్రకాష్, సంగమేశ్వర్, ఏరియా ఆసుపత్రి అడ్వైజర్ కమిటీ నెంబర్ భువనగిరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



మీ చిన్నారుల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా !
అయితే మా వార్తావేదిక సూర్య దినపత్రికలో కేవలం 1000 రూ॥లకే ప్రచురించబడును.
వివరాలకు సెల్: 9985389183
AD SIZE: 100 MM X 80 MM

పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**